76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18




# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 3 సంచిక 49, పేజీలు 4 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 27 - ఆదివారం 2 సెప్టెంబర్, 2018

వివరాలు2లో...

ఉద్యోగుల ఉద్యమం ఉధృతం

వివరాలు3లో...

ఎలాంటి సమాజాన్ని నిర్మిస్తున్నాం...?

వివరాలు3లో...

పవన్ ప్రచార రథం రెడీ

వివరాలు4లో...

విపత్తులంటే కన్నీళ్లే కావు.. మహోన్నత మానవత్వం కూడా..

# దిగజారిన వ్యవసాయం

- ఏటా పెరుగుతున్న అప్పులు
- సాగు పెట్టుబడుల వల్లే రుణాలు : నాబార్డ్



**రాజధాని వార్తలు డెస్క్ -అమరావతి :** వ్యవసాయ ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ దిగజారిందని జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) నివేదిక స్పష్టం చేసింది. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని ప్రభుత్వాలు చెబుతున్నా వాస్తవ పరిస్థితులు ఆ లక్ష్యాన్ని ప్రతిబింబించడం లేదు. గ్రామీణ భారతదేశ కుటుంబాల రాబడిలో సాగు ఆధారిత ఆదాయం వాటా 20 శాతం కూడా లేకపోవడమే అందుకు నిదర్శనం. వ్యవసాయ కుటుంబాల రాబడిలో కూడా నేరుగా సాగు ద్వారా వస్తున్న ఆదాయం 35 శాతం మాత్రమే. వారి వార్షిక ఆదాయం ఎంతో, వారిని చుట్టుముడుతున్న అప్పులూ అంతే ఉన్నాయి. దేశ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాల ఆర్థిక స్థితిగతులను, వారికి అందుతున్న సమ్మిళిత ఆర్థిక సేవల స్థాయిని నాబార్డ్ వివరించింది.

'అఖిల భారత గ్రామీణ సమ్మిళిత ఆర్థిక సర్వే: 2016-17'(నాబార్డ్ ఆల్ ఇండియా రూరల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ సర్వే -(ఎన్ఏఎఫ్ఐఎస్) జరిపిన అధ్యయనం దేశంలోని రైతుల ఆర్థిక పరిస్థితిని కళ్లముందుంచింది. ఈ నివేదిక ప్రకారం గ్రామీణ భారతంలోని అన్ని రకాల కుటుంబాల సగటు ఆదాయం నెలకు రూ. 8,059 కాగా, వ్యవసాయ కుటుంబాల సగటు ఆదాయం రూ. 8,931. వ్యవసాయేతర కుటుంబాల సగటు ఆదాయం నెలకు రూ.7,269గా లెక్కకట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కుటుంబాల సగటు నెల ఆదాయం రూ. 6,920 కాగా, తెలంగాణలో రూ. 8,951.

**కూలి పనితోనే జీవనం**

రైతు కుటుంబాల సగటు ఆదాయం 2016-17లో నెలకు రూ.8,931 మాత్రమేనని తేల్చిన ఈ నివేదిక అందులో సాగు ద్వారా 35 శాతం(రూ.3,140) ఆదాయం వస్తుండగా.. కూలి ద్వారా 34 శాతం(రూ.3,025).. మిగతాది ఇతర మార్గాల ద్వారా వస్తున్నట్లు వెల్లడించింది. వ్యవసాయేతర కుటుంబాల ఆదాయంలో కూలి పనులే ప్రధాన ఆదాయ వనరుగా గుర్తించింది. 54 శాతం ఆదాయం కూలి ద్వారా వస్తున్నట్లు వెల్లడించింది. గ్రామీణ భారతదేశంలోని కుటుంబాల (వ్యవసాయ, వ్యవసాయేతర కలిపి) ఆదాయంలో సాగు ద్వారా 19 శాతమే వస్తుండగా కూలి ద్వారా 43 శాతం వస్తున్నట్లు లెక్కించింది.

ఆదాయం అరకొరగా ఉండడంతో ఏటికేడు పెరిగిపోతున్న అప్పులు, ఆర్థిక సేవలు అందనంత దూరంలో ఉండడం, బీమా సౌకర్యం అంతంత మాత్రం కావడం వ్యవసాయదారుల జీవితాల్లో అభివృద్ధికి చోటు లేకుండా చేస్తున్నాయని ఈ నివేదిక వెల్లడించింది.

కేంద్ర ప్రభుత్వ విభాగం నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ 2012-13లో చేసిన అధ్యయనం ప్రకారం దేశంలోని వ్యవసాయ కుటుంబాల సగటు నెల ఆదాయం రూ. 6,426. తాజా నాబార్డ్ నివేదికతో పోల్చి చూసుకుంటే ఆ నాలుగేళ్ల కాలంలో రైతు కుటుంబాల సగటు నెలవారీ ఆదాయం రూ.2,505 మాత్రమే పెరిగిందన్నమాట. ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని చూస్తే దీన్ని పెరుగుదలగా భావించలేమని ఆర్థికవేత్తలు అంటున్నారు.

**అధమ స్థానంలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్**

పంజాబ్‌లోని వ్యవసాయ కుటుంబాలు అత్యధికంగా నెలకు సగటున రూ. 23,133 ఆదాయం పొందుతుండగా హరియానా, కేరళ రైతులు రూ.18,496 రూ.16,927 ఆదాయంతో ఆ తరువాత స్థానాల్లో ఉన్నారు. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు అధమ స్థానంలో నిలిచాయి. ఆంధ్రప్రదేశ్ రైతులు రూ.6,920 సగటు ఆదాయంతో 28వ స్థానంలో ఉండగా, రూ.6,668 సగటు ఆదాయంతో ఉత్తరప్రదేశ్ అట్టడుగుకు పడిపోయింది. తెలంగాణ రైతు కుటుంబాలు నెలకు సగటున రూ.8,951 ఆదాయంతో జాతీయ సగటు కంటే స్వల్పంగా ముందున్నాయి. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లోని 245 జిల్లాల్లో 40,327 కుటుంబాలకు చెందిన 1,87,518 జనాభాపై జరిపిన ఈ అధ్యయన నివేదిక గ్రామీణ ప్రజల జీవనోపాధి స్థితిగతులు, సమ్మిళిత ఆర్థిక స్థాయిపై సమగ్ర - మిగతా 2 లో

## 6 నుంచి అసెంబ్లీ సమావేశాలు

త్వరలో మైనార్టీలకు మంత్రిపదవి
ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ ఎంఎ షరీఫ్, ఎమ్మెల్యే అత్తర్ చాంద్‌బాషా ?








**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఈ నెల 28 తర్వాతే జరిగే అవకాశం ఉంది. బీజేపీకి చెందిన మాణిక్యాలరావు, కామినేని శ్రీనివాస్ రాజీనామా చేయడంతో కేబినెట్‌లో రెండు ఖాళీలు ఏర్పడ్డాయి. అందులో ఒక ఖాళీని ముస్లిం మైనారిటీ నేతతో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 28న గుంటూరులో టీడీపీ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ సదస్సు జరగనుంది. దాని తర్వాత విస్తరణ ముహూర్తం ఉంటుందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. వచ్చే నెల 6 నుంచి తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఒకవైపు టీఆర్ఎస్ మంత్రివర్గాన్ని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళుతుండగా ఆ సమయంలో ముస్లిం మైనార్టీలకు పదవులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని ఆయా వర్గాలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాల్సిందే...

### కొలంబియా విశ్వవిద్యాలయం సహకారంతో

## గ్రామాల అభివృద్ధికి ఎస్ఆర్ఎం ప్రణాళికలు



కొలంబియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గీత మెహతతో చర్చిస్తున్న ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయం ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి నారాయణరావు

**రాజధాని వార్తలు, అమరావతి :** పరిసర గ్రామాల్లో సామాజికాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై ఎస్ఆర్ఎం, అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయం సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన ఎడ్జంక్ట్ ప్రొఫెసర్ గీత మెహత బృందం ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయాన్ని సందర్శించి దాని పరిసర గ్రామాల్లో అమలు చేయదలచిన సామాజికాభివృద్ధి కార్యక్రమాలపై ఎస్ఆర్ఎం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి నారాయణరావుతో చర్చించారు. ఏపీసీఆర్డీఏ సహకారంతో మంగళగిరి మండలంలోని నీరుకొండ, కురగల్లు తదితర గ్రామాల్లో స్థానికుల భాగస్వామ్యంతో వీధుల పరిశుభ్రత, వ్యర్థపదార్థాల పునర్వినియోగం, వీధిదీపాల ఏర్పాటు వంటి పథకాలను చేపట్టనున్నట్లు వారు తెలిపారు. తమ రెండు విశ్వవిద్యాలయాలు నిర్వహించే గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్న గ్రామస్తులకు గృహోపకరణాలను, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠశాలలకు క్రీడా పరికరాలను బహుమతులుగా అందచేస్తామన్నారు. నీరుకొండ, కురగల్లు గ్రామాలను ఆసియాలోనే అత్యంత పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దే ప్రతిపాదనలను కూడా తమ రెండు విశ్వవిద్యాలయాలు చర్చించినట్లు ప్రొఫెసర్ నారాయణరావు ఆ ప్రకటనలో తెలిపారు.

### ముందస్తు ఎన్నికలకు

## తెలంగాణ సై...



**హైదరాబాద్ :** ముందస్తు ఎన్నికలకు తెలంగాణ సై అంటోంది. రాష్ట్ర శాసనసభ రద్దుకు ముహూర్తం ఖరారైనట్టు తెలుస్తోంది. సెప్టెంబరు 6న ఏకాదశినాడు సీఎం కేసీఆర్ అసెంబ్లీని రద్దు చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. పంచాంగాన్ని, గ్రహబలాన్ని, తారాబలాన్ని విశ్వసించే కేసీఆర్.. జాతకరీత్యా, రాజకీయ రీత్యా అన్ని లెక్కలూ సరిచూసుకునే ఈ ముహూర్తం నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాంలలో డిసెంబరు 15లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. వాటితో కలిసి ఎన్నికలకు వెళ్లాలంటే తెలంగాణలో సెప్టెంబరు 10 లోపునే అసెంబ్లీని రద్దు చేసి ఆ తీర్మానాన్ని ఈసీకి అందజేయాల్సి ఉంటుంది. ఒక రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించాలంటే ఎన్నికల కమిషన్‌కు 90 నుంచి 100 రోజుల సమయం అవసరం. ఈ లెక్కలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే సెప్టెంబరు 6న అసెంబ్లీ రద్దుకు అవకాశాలు ఎక్కువని రాజకీయ నిపుణులు, పంచాంగ కర్తలు విశ్లేషిస్తున్నారు. ఎన్నికల కమిషన్ నుంచి గ్రీన్‌సిగ్నల్ వస్తే.. మిగతారాష్ట్రాలతోపాటు ఎన్నికలకు వెళ్లటానికి కేసీఆర్ సిద్ధంగా ఉన్నట్లు పార్టీవర్గాల భోగట్టా.. ఈ నిర్ణయం ఏపీ అధికార పార్టీపై ఒత్తిడిని పెంచుతుందనడంలో సందేహంలేదు.

## రక్షా బంధన్‌కు డైమండ్ రాఖీలు...



**లక్నో :** రక్షా బంధన్‌కు డైమండ్లతో తీర్చిదిద్దిన రూ. 12 లక్షలు ఖరీదుచేసే రాఖీలు మార్కెట్‌లోకి ప్రవేశించాయి. దేశంలోని కోల్‌కతా, రాజ్‌కోట్, కటక్ తదితర ప్రాంతాల్లో అత్యంత ఖరీదైన రాఖీలు విక్రయిస్తున్నారు. రూ. 5 వేలు మొదలుకొని, 12 లక్షల రూపాయల ఖరీదు చేసే రాఖీలు మార్కెట్‌లోకి ప్రవేశించాయి. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో గల ప్రముఖ మార్కెట్ సర్వఫా బజార్‌లో డైమండ్లతో రూపొందించిన రూ. 12 లక్షలు ఖరీదు చేసే రాఖీ చర్చనీయాంశంగా మారింది. బ్రాస్‌లెట్ రూపంలో తీర్చిదిద్దిన ఈ రాఖీ ఫినిషింగ్‌లో కోయంబత్తూరు కళాకృతులను పొందుపరిచారని విక్రయదారులు తెలిపారు. కాగా ఈసారి బంగారంతో రూపొందించిన రాఖీలు విరివిగా వచ్చాయన్నారు. వీటి ఖరీదు ఐదువేలు మొదలుకొనివున్నాయన్నారు. దీనికితోడు వెండితో రూపొందించిన రాఖీలకు డిమాండ్ పెరిగిందన్నారు. ఫేస్‌బుక్, డోరెమాన్, ఓంకారం, శివలింగం, వినాయకుడు, సాయిబాబా, మిక్కీమౌస్, రుద్రాక్ష తదితర రూపాల్లో వచ్చిన రాఖీలు విరివిగా అమ్ముడుపోతున్నాయన్నారు. - 3లో

## దీనస్థితిలో 'చేనేత'



**రాజధాని వార్తలు, పెడన :** భారీ వర్గాల వల్ల చేనేత పరిశ్రమ పూర్తిగా చిన్నా భిన్నం అయ్యింది. చేతి వృత్తులలో ఒక్కటైన చేనేత పరిశ్రమ దీనస్థితిలో ఉంది. పనులు లేక కార్మికులు ఆకలితో అలమటిస్తున్నారు. చేనేత దినోత్సవాల్లో ప్రగల్భాలు పలికిన ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం కార్మికులకు వర్షాకాలంలో నెలకు రూ.4 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవటం బాధాకరమన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇటువంటి పరిస్థితి వచ్చినప్పుడు మగ్గానికి రూ. రెండు వేలు ప్రకటించారని వారు గుర్తు చేసుకుంటున్నారు. చేనేత - మిగతా 2 లో

## ప్రభుత్వ మీడియా సమన్వయకర్తగా పి.కృష్ణయ్య

ఏపీఐఐసీ ఛైర్మన్‌గాను రెండేళ్లు కొనసాగింపు



**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్ర ప్రభుత్వ మీడియా, కమ్యూనికేషన్స్ విభాగం సమన్వయకర్తగా మాజీ ఐఏఎస్ అధికారి పి. కృష్ణయ్య నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గాను, డైరెక్టర్‌గాను పనిచేస్తున్నారు. ఏపీఐఐసీ ఛైర్మన్‌గా ఆయన పదవీ కాలాన్ని మరో రెండేళ్లు పొడిగించడంతో పాటు, మీడియా, కమ్యూనికేషన్ల విభాగం సమన్వయకర్తగాను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఉద్యోగాలకు నైపుణ్యం, సంసిద్ధత ఉండాలి



**రాజధాని వార్తలు ప్రతినిధి, అమరావతి :** రాబోయే రోజుల్లో డేటా ఎనలటిక్స్, డేటా ఎనాలసిస్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ల్లో వేలాది ఉద్యోగాలు ఉండబోతున్నాయని అమెరికాలోని ప్రముఖ సామా టెక్నాలజీస్ వ్యవస్థాపక సీఈవో సురేష్ కట్టా చెప్పారు. విఐటీ-ఏపీ యూనివర్సిటీలో "టాక్ ఆన్ డేటా ఎనలిటిక్స్, ట్రెండ్స్ ఇన్ సాఫ్ట్ వేర్" లో జరిగిన వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ విట్ విద్యార్థులు ప్రస్తుతం విద్యతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకుని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అప్పుడే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. విద్యార్థులకి స్కిల్‌తో పాటు విల్ కూడా ఉండాలని, అప్పుడే ఉద్యోగాల్లో రాణిస్తారని, ప్రస్తుత మార్కెట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ లో కూడా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండబోతున్నాయని వివరించారు. విఐటీ-ఏపీ విశ్వవిద్యాలయంలో పరిశ్రమ అనుగుణంగా కరిక్యులం బోధించటంపై విఐటీ-ఏపీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శేఖర్ విశ్వనాథన్, వైస్ చాన్సలర్ డాక్టర్ డి. శుభకర్‌లను కట్టా ప్రశంసించారు.

## వెంకటపాలెం సమీపంలో శ్రీవారి ఆలయం



అమరావతిలో తిరుమలేశుని ఆలయాన్ని వెంకటపాలెం గ్రామానికి సమీపంలో కృష్ణా నదీ తీరంలో నిర్మించనున్నారు. రాజధానిలో ప్రధాన అనుసంధాన రహదారికి, కృష్ణా కరకట్టకు మధ్యలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేశారు. రాజధానిలో శ్రీవారి ఆలయాన్ని 25 ఎకరాల విస్తీర్ణంలో, రూ.140 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**అమరావతి వెల్ఫేర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రచురితమయ్యే 'ప్రజారాజధాని అమరావతి' (రచయిత- శిరందాసు నాగార్జున, సీనియర్ జర్నలిస్ట్) పుస్తకం నందు భాగస్వామ్యం కొరకు సంప్రదించండి. 88861 11881, 76809 94755**

# ఉద్యోగుల ఉద్యమం ఉధృతం

## రాజధాని వార్తలు కలం

### ప్రభుత్వానికి చెంపదెబ్బ

వైద్యవిద్య ప్రవేశం కోసం ఎస్సీ,ఎస్టీ,బీసీలకు 550 జీవోను పాతపద్దతిలో యధాతథంగా అమలు చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేయడం ముదావహం.జీవో 550లోని క్లాజ్-2ను ఉమ్మడి హైకోర్టు కొట్టేవేయడాన్ని సవాల్ చేస్తూ.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, ఈ జీవోలోని క్లాజ్-2ను ఉమ్మడి హైకోర్టు రద్దును సుప్రీంకోర్టు అరుణ్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తప్పుపట్టింది. ఇప్పుడు కొనసాగుతున్న ప్రవేశాలకు ఆటంకం కలగకుండా ఈ జీవో ప్రకారమే పాత పద్ధతిలో సీట్లను భర్తీ చేయాలని ఆదేశించింది. 'రిజర్వేషన్ కోటా మించకుండా..మెరిట్ రిజర్వేషన్ అభ్యర్థి ఖాళీచేసిన స్థానాన్ని గతంలో ఏ విధానంతో అభ్యర్థికి కేటాయించారో..అదే తరహాగా కొనసాగాల'ని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పులో క్లాజ్-2 ప్రకారం రిజర్వేషన్ కోటా పెరుగుతుందన్న వాదన తప్పని, దాన్ని పక్కనపెట్టి యథావిధిగా ప్రవేశాలు చేపట్టాలని ధర్మాసనం నొక్కిచెప్పింది. ఇప్పుడున్న ఆన్‌లైన్ విధానాలకు అనుగుణంగా జీవో-550కు సవరణలు చేసుకోవచ్చని ఏపీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల్ని ఆదేశించింది. 550 జీవో రద్దు వెనుక రూ. 700 కోట్ల అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు ఘోషిస్తున్నా ముఖ్యమంత్రి లేదా మంత్రివర్గం పెదవి విప్పకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. 550జీవో సక్రమంగా అమలుకు నోచుకోకపోవడం వెనుక సాంఘిక, గిరిజన సంక్షేమశాఖమంత్రి నక్కా ఆనందబాబు, బీసీ సంక్షేమశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఉన్నారని విమర్శలపై దర్యాప్తు జరపాల్సిందే.

జీవో 550 పేరా5(2) ప్రకారం రిజర్వేషన్ అభ్యర్థి ఓపెన్ కేటగిరిలో ఒక కళాశాలలో చేరి, ఆ తర్వాత రిజర్వేషన్ కేటగిరిలోకి మరొక కళశాల లేదా కోర్సులోకి మారితే ఖాళీ ఏర్పడుతుంది. ఈ ఖాళీని అదే రిజర్వుడు కేటగిరీ అభ్యర్థితోనే భర్తీ చేయాలి. దీన్నే స్లైడింగ్ అంటారు.1999లో రితీష్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వైద్యసీలులో రిజర్వేషన్ కొనసాగిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ హయాంలో 17 ఏళ్ల నుంచి ఈ జీవోను అమలు చేస్తు న్నారు. దీన్ని రద్దుచేయడం ద్వారా 495 వైద్యసీట్లను అగ్రవర్ణాలే ఎగవేసుకు పోయాయి. జనాభాలో 85శాతమున్న రిజర్వేషన్ విద్యార్థులకు కేవలం 50సీట్లు, జనాభాలో 15శాతమున్న అగ్రవర్ణాల వారికి 50శాతం సీట్లు కేటాయించి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన చర్యలకు పాల్పడింది. ప్రస్తుతం దీనిపై విద్యార్థులు సుప్రీంకోర్టు మెట్లెక్కారు. జీవో 550 రద్దుతో సీట్లు కోల్పోయిన రిజర్వుడు అభ్యర్థుల సీట్లను అగ్రవర్ణాలకు విక్రయించి దాదాపు రూ.700కోట్ల కుంభకోణానికి బరితెగించినట్లు సమాచారం. యాజమాన్యాల కోటాలో ఎంబీబీఎస్ సీటును రూ. 75 లక్షల నుంచి కోటివరకు అమ్ముకున్నారని, ఇందుకోసం రాష్ట్రంలో ఒక బృందం మాఫియాగా మారిందన్న వార్తలున్నాయి.

జీవో-550 కొనసాగించాలని సుప్రీం ఇచ్చిన తీర్పు ఆధారంగా..ప్రభుత్వం భర్తీ అయిన సీట్లలో మార్పులు, చేర్పులు చేపట్టాల్సి ఉంది. హైకోర్టుకు తప్పుడు నివేదికలిచ్చి ఈ జీవోలోని క్లాజ్-2ను కొట్టేయించాయనే ప్రచారముంది. దీనిపై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టి, బాధ్యులపై చర్యలు కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చూడాలి.ఏది ఏమైనా ఎస్సీఎస్టీలకు 'దళితతేజం', బీసీలకు 'ఆదరణ', మైనార్టీలకు 'నారా హమారా..టీడీపీ హమారా' వంటి కార్యక్రమాలు కాదు.. వారి అభ్యున్నతికి పాటుపడే క్రియాశీలత్వాన్ని ప్రజలు కోరుతున్నారని ప్రభుత్వం ఇకనైనా గుర్తించాలి.




**భ**ద్రతలేని బతుకులతో ఉద్యోగులు ఉద్యమం ఉధృతం చేస్తున్నారు.కంట్రిబ్యుటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ప్రభుత్వ ఉద్యోగులకు మరణశాసనంగా మారింది. సీపీఎస్ రద్దు కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యోగులు ఉద్యమాలు చేపట్టారు.మిలియన్ మార్చ్‌లు, సాగర హారాలు, ధర్నాలతో తమ ఆగ్రహాన్ని పాలకుల దృష్టికి తీసుకె ళ్తున్నారు. ప్రభుత్వాలు పెద్దగా స్పందించక పోవడంతో ఇప్పుడు మలిదశ ఉద్యమానికి ఉద్యోగులు సిద్ధమవుతున్నారు. ఏపీ ఎంప్లాయిస్ జేఏసీ, ఏపీసీపీఎస్ ఎంప్లాయిస్ అసోషియేషన్, ఏపీ ఎన్జీవో, పెన్షన్ సాధన సమితి, ఏపీయూ టీఎఫ్, ఏపీటీఎఫ్, ఎస్‌టీయూ, పీఆర్ టీయూ సంయుక్తంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాయి. సెప్టెంబరు 1 నుంచి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు..









**సీపీఎస్ అంటే ..**

2003లో అప్పటి ఎన్డీఏ ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం-సీపీఎస్ తీసుకొచ్చింది. దీన్నే నేషనల్ పెన్షన్ స్కీమ్-ఎన్‌పీఎస్ అని కూడా పిలుస్తారు.ఆ తర్వాత త్రిపుర, పశ్చిమ బెంగాల్ మినహా ఏపీ, తెలంగాణ సహా అన్ని రాష్ట్రాలు ఈ స్కీమ్‌లో చేరాయి.కొత్త పెన్షన్ స్కీమ్ ప్రకారం 2004, సెప్టెంబరు 1 తర్వాత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగంలో చేరే వారందరూ సీపీఎస్ కిందికి వస్తారు.అప్పటి వరకు పదవీవిరమణ అనంతరం ప్రభుత్వమే ఉద్యోగులకు పింఛన్ ఇచ్చేది.కానీ కొత్త స్కీమ్ ప్రకారం పెన్షన్ కోసం ప్రతీనెల ఉద్యోగి జీతం నుంచి 10శాతం కట్ చేస్తారు. ప్రభుత్వం మరో 10శాతం నిధులు ఇస్తుంది.ఈ పెన్షన్ నిధిని నేషనల్ పెన్షన్ స్కీం-ఎన్‌పీఎస్ ట్రస్టు, నేషనల్ సెక్యూరిటీ డిపాజిటరీ లిమిటెడ్-ఎన్ఎస్‌డీఎల్ ద్వారా షేర్ మార్కెట్‌లో మదుపు చేస్తారు. పదవీ విరమణ సమయంలో సర్వీసు మొత్తంలో ఉద్యోగి, ప్రభుత్వ వాటా మొత్తం నిధిలో నిర్ణీత శాతంలో యాన్యుటీ ప్లాన్‌లలో ఉంచి నెలవారీ పెన్షన్ చెల్లిస్తారు.దీనికోసం 2013లో యూపీఏ ప్రభుత్వం, విపక్ష ఎన్డీఏ మద్దతుతో 'పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్' -పీఎఫ్ఆర్‌డీఏ తెచ్చింది.

**హక్కులను కాలరాస్తున్నారు**

హక్కులను పాలకులు కాలరాస్తున్నారని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సీపీఎస్‌లో ఉన్న ఉద్యోగి చనిపోతే అతని కుటుంబం రోడ్డున పడుతోంది. అంత్యక్రియల కోసం ఇచ్చే రూ.10వేలు మినహా ప్రభుత్వం నుంచి పైసా కూడా రావడం లేదు'అని ఏపీసీపీఎస్ ఎంప్లాయిస్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి బాజీ పఠాన్ అన్నారు.ఏపీలో ఇప్పటి వరకు 287 మంది ఉద్యోగులు చనిపోయారని, ఐదారేళ్లు అవుతున్నా వారికి ఒక్క రూపాయి కూడా అందలేదని బాజీ పఠాన్ చెప్పారు. కనీసం జీతంలో కట్ చేసిన డబ్బులు కూడా వెనక్కి రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.'భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్లకు చంద్రన్న బీమా ద్వారా ప్రభుత్వం ఆదుకుంటోంది. మరి, ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే అతని కుటుంబం రోడ్డున పడాల్సిందేనా' అని ఆయన ప్రశ్నించారు.

**సీపీఎస్‌కు ఉద్యోగులు వ్యతిరేకత**

ఇది వరకు పెన్షన్ కోసం ఉద్యోగి జీతం కట్ చేసేవారు కాదు. ఇప్పుడు జీతంలో 10శాతం కోత పెడుతున్నారు.పాత విధానం ప్రకారం.. పెన్షన్‌కు గ్యారెంటీ ఉండేది. పదవి విరమణకి ముందు ఉద్యోగి జీతం ఆధారంగా అతని పెన్షన్ ఖరారు చేసేవారు.ఉదాహరణకు పాత పెన్షన్ విధానంలో ఒక ఉద్యోగి బేసిక్ వేతనం రిటైరయ్యే నాటికి రూ. 50వేలు ఉందనుకుంటే పదవీ విరమణ తరువాత అతడికి రూ. 25వేలు పెన్షన్‌గా అందుతుంది.40 శాతం కమ్యూటేషన్ చేసినా డీఏ, మెడికల్ అలవెన్సులు కలిపితే కుటుంబ అవసరాలకు తగినంత పెన్షన్‌గా వచ్చేది.కొత్త విధానంలో పెన్షన్‌కు ఎలాంటి భరోసా ఉండదు. స్టాక్ మార్కెట్ పెరిగితే పెన్షన్ పెరుగుతుంది. సెన్సెక్స్ కుప్పకూలితే పెన్షన్ కూడా కరిగిపోతుంది.పాత విధానంలో పెన్షన్ ముందుగానే సరెండర్ చేయవచ్చు. దీన్నే కమ్యూటేషన్ అంటారు. సీపీఎస్‌లో ఆ సౌకర్యం లేదు.పాత విధానంలో పెన్షన్‌తో సంబంధం లేకుండా గరిష్టంగా 12 లక్షల వరకు గ్రాట్యూటీ వచ్చేది. ఇప్పుడు గ్రాట్యూటీ లేదు.పాత పెన్షన్ విధానం ప్రకారం ఉద్యోగి చనిపోయిన తర్వాత అతని కుటుంబానికి కుటుంబ పింఛన్ వచ్చేది. ఉద్యోగి చివరి బేసిక్‌లో సగం, దానిపై డీఏను పెన్షన్‌గా ఇచ్చేవారు.కొత్త పెన్షన్ విధానంలో ఉద్యోగి చనిపోతే షేర్ మార్కెట్లో ఉన్న సొమ్ము మొత్తం ఆ కుటుంబానికి చెల్లిస్తారు. తరువాత ఆ ఎలాంటి పెన్షన్ ఉండదు.సీపీఎస్ ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతా సౌకర్యం కూడా ఉండదు. వాణిజ్య బ్యాంకుల్లో నగదు దాచుకుంటే వడ్డీపై ఇన్‌కంట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. సీపీఎస్‌లో మదుపు చేసిన మొత్తంపై అప్పు తీసుకునే అవకాశమూ ఉండదు.కుటుంబ పెన్షన్ లేకపోవడం, కమ్యూటేషన్ తొలగించటం, ఇతర ప్రయోజనాలను కూడా లేకుండా చేయడంతో అన్నేళ్ల సర్వీసు తర్వాత వృద్ధాప్యంలో తమ పరిస్థితి ఏమిటని ఉద్యోగులు నిలదీస్తున్నారు.అందుకే సీపీఎస్ అంతానికి ఉద్యోగులు పంతం పట్టారు. సీపీఎస్‌తో తమ కుటుంబాలు ఎలా బతకాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.అయితే, దీర్ఘకాలంలో ఉద్యోగుల సంపద వృద్ధికి సీపీఎస్ ఎంతో ఉపయోగపడుతుందని పీఎఫ్ఆర్‌డీఏ చెబుతోంది.

**కార్పొరేట్లకు దోచిపెట్టేందుకే..**

కార్పొరేట్ శక్తులకు జనం, ఉద్యోగుల సొమ్ము దోచిపెట్టేందుకే దీన్ని తీసుకొ చ్చారని ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి.కేంద్రంపై నెపం నెట్టేసి రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని వారు ఆరోపిస్తున్నారు. అన్ని పార్టీలు కలిసి ఉద్యోగుల గొంతు కోశాయని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సీపీఎస్‌పై కేంద్రమే నిర్ణయం తీసుకోవాలి**

సీపీఎస్‌పై కేంద్రమే ఒక నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చెబుతున్నాయి. అయితే, ఈ వాదనతో ఉద్యోగ సంఘాల నాయకులు విబేధిస్తున్నారు. సీపీఎస్ నుంచి బయటకి వస్తామని ఏపీ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే సమస్య పరిష్కారం అవుతుందని నాయకులు చెబుతున్నారు. **ఈ వివాదాన్ని రాష్ట్రంలోనే తేల్చుకోవాలని సమాచార హక్కు చట్టం ద్వారా కేంద్రం స్పష్టం చేసిన విషయాన్ని వారు గుర్తుచేశారు.** సీపీఎస్ విధానం నుంచి బయటికొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి స్వేచ్ఛ ఉందని ఏపీసీపీఎస్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు యాదవ్ అన్నారు. ఎందుకంటే పెన్షన్ చెల్లింపు రాష్ట్ర జాబితాలోని అంశమని, ఉద్యోగికి ఇచ్చే జీతం, పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని అందుకే తాము రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని రామాంజనేయులు చెప్పారు. **పాత పెన్షన్ విధానం అమలు చేసే వరకు పోరాటం ఆగదని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపీఎన్జీవో అధ్యక్షుడు అశోక్‌బాబు అన్నారు.** సమస్య పరిష్కరించాలని కేరళ ఇప్పటికే కేంద్రానికి ప్రతిపాదనలు పంపిందని ఆయన గుర్తు చేశారు.

– బోస్

## రద్దుచేస్తారా.. గద్దెదిగుతారా..

పెన్షన్ సామాజిక హక్కు..30 నుంచి 40 ఏళ్లవరకు సేవ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు వారి వృద్ధాప్యంలో నిశ్చింతగా బ్రతకడానికి అది అవసరం ..కార్పొరేట్లకు లక్షల కోట్లు రద్దు చేస్తున్న ప్రభుత్వం ఈ విషయంలో ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తోందని దీనికి అన్ని పార్టీలు కలసి రావాలి అని సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శి అక్కినేని వనజ కోరగా, దేశవ్యాప్తంగా 58 లక్షల మంది ఉద్యోగుల జీతాల నుంచి ప్రతినెలా 10 శాతం మినహాయించి కార్పొరేట్ సంస్థలకు ఇవ్వగా, వారుస్టాక్ మార్కెట్లో పెట్టారని ఉద్యోగులు, కార్మికుల జీవితాలతో వారు జూదం ఆడుతున్నారని బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు శ్రీనివాసరావు తెలిపారు. సీపీఎస్‌ను అమలు చేయడం సామాజిక సమస్యని ఇది యూజ్ అండ్ త్రో (ఉపయోగించుకొని విసిరేయడం) కు గుర్తని సెప్టెంబరు 1న దీనిపై అన్ని కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహిస్తామని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బాబుల్‌రెడ్డి అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి వారి నుంచి కట్ చేసిన డబ్బును వెనక్కి ఇవ్వాలని ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి సీహెచ్ జోసెఫ్ సుధీర్‌బాబు డిమాండు చేశారు. ఒకే క్యేడర్ ఒకే పెన్షన్ విధానంతో సీపీఎస్‌ను ప్రభుత్వ ఉద్యోగుల అందరికీ వర్తింపచేయాలని చూస్తున్నారని దీన్ని కలసిరైకట్టుగా అడ్డుకోవాలని రైల్వే ఉద్యోగుల సంఘం నాయకుడు గురుమూర్తి కోరారు.

## వారికో న్యాయం... మాకో న్యాయం?

ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల జీతాలు రూ.95,000 నుంచి రూ.1,50,000. ఇంటి అద్దె రూ.25,000 నుంచి రూ. 50,000. రైల్వే చార్జీలు రూ.1,00,000,పేపర్ ఖర్చులు రూ.1,00,000.మాజీ ఎమ్మెల్యే పెన్షన్ రూ.25,000 నుండి 50,000.ఎమ్మెల్యేల కారు లోను రూ. 10,00,000 నుండి 25,00,000 కు పెంపుదల చేసుకొని ఉద్యోగులకు 43% పి.ఆర్.సి. ఇచ్చినందుకు కమిషన్, సమావేశాలు,సంప్రదింపులు, సంఘ నాయకులకు నిద్రలేని రాత్రులు, ఊగులాటలు, ద్విసభ్య కమిటీలు, త్రిసభ్య కమిటీలు దానిపైన సమావేశాలు, సంప్రదింపులు, అయినా చాలా ఎక్కువే ఇచ్చేశామని ప్రజల్లోకి వెళ్ళి చెప్పడం. కానీ ఇంత చేసినా పి.ఆర్.సి. కి సంబందించిన అనేక జీ.ఓ.లు ఇప్పటికీ విడుదల చేయకపోవడం. నవ్యాంధ్ర కలల సౌధం అమరావతికి గుర్తుకొచ్చినప్పుడల్లా ఉద్యోగులు విరాళాలు ఇవ్వాలని అల్టిమేటం, దానికి వత్తాసు పలుకుతూ అశోక్ బాబు 15 రోజుల పి.ఆర్.సి. అరియర్స్ అమరావతికి ఇస్తామని చెప్పడం(చెప్పించడం). ఉద్యోగులకేమో 43% ఇవ్వడానికి రాష్ట్రం కష్టాలలో ఉందా? మరి ఇప్పుడు మీ జీతాలు 58% పెంచుకుంటే రాష్ట్రం కష్టాలనుంచి బయట వచ్చేసిందా (కష్టాలు తీరిపోయాయేమో). అశోక్ బాబు గారు ఇప్పుడు వీరి దగ్గర నుండి నవ్యాంధ్ర కలల సౌధం అమరావతికి ఎన్ని నెలల జీతం విరాళంగా ఇప్పిస్తారు ? 2004 సెప్టెంబర్ తరువాత చేరిన ఉద్యోగులకేమో పాత పెన్షన్ లేదా? కొత్త పెన్షన్ అమలా? మరి 2004 తర్వాత ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎమ్ఎల్‌సీలకు మాత్రం ఐదేళ్ల పదవిలో ఉన్నందుకు ఏకంగా రూ.50,000/- ఇదేనా న్యాయం...

# దీనస్థితిలో 'చేనేత'

**(మొదటిపేజీ తరువాయి)**

సహకార సంఘాల్లో నిల్వలు పేరుకుపోవటం, ప్రభుత్వం పట్టించుకోకపోవటం, ఏపీసీవో వాళ్లు కొనుగోలు చెయ్యకపోవటంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. పెడనలోనే కాకుండా నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. ఇటీవల కార్మికులకు బ్యాంకుల నుండి ముద్రలోన్‌లు ఇచ్చిన విషయం తెలిసిందే. కానీ ఇప్పుడు ఆ లోన్ కూడా కట్టలేని పరిస్థితిలో కార్మికులు ఉన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. లేని పక్షంలో ఉద్యమానికి కూడా వెనుకాడ బోమని హెచ్చరిస్తున్నారు.

## 29న విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల 'చలో విజయవాడ'

**రాజధాని వార్తలు, విజయవాడ :** విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న చలో విజయవాడ నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక ఛైర్మన్ ఎం. బాలకాశీ తెలిపారు. విద్యుత్‌శాఖలో పని చేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు సంస్థ ద్వారానే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పీస్ రేట్ రద్దు చేయాలని, ఎస్‌పీడీసీఎల్ పరిధిలో ముగ్గురు షిఫ్టు ఆపరేటర్లను నియమించాలన్న ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం గత ఫిబ్రవరి 20 నుంచి మార్చి 6న చర్చలకు ఆహ్వానించిన ప్రభుత్వం మార్చి 31వ లోపు నిర్ణయం తీసుకుని ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలు చేస్తామని హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయలేదన్నారు. గత అయిదు నెలలుగా ఇదిగో అదిగో అంటూ మభ్యపెడుతున్న తీరు ఆవేదన కలిగించిందన్నారు. ఇటీవల వీఆర్ఏలకు, హోంగార్డులకు, అంగన్‌వాడీలకు, ఆశావర్కలకు వేతనాలు పెంచిన ప్రభుత్వం తమకు మాత్రం అన్యాయం చేస్తోందన్నారు. నిత్యం ప్రాణాలను లెక్క చేయకుండా పనిచేస్తున్న తమ కుటుంబాలు అతి తక్కువ వేతనాలతో జీవిస్తున్నాయన్నారు. తక్షణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా ఇక్కడ కూడా విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి అన్ స్కిల్డ్‌కు రూ.19,548, సెమీ స్కిల్డ్ రూ.21,719, స్కిల్డ్‌వర్కర్స్‌కు రూ.29,743 చొప్పున వేతనాలు ఇవ్వాలన్నారు. చలో విజయవాడకు సంఘటితంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వేదిక సెక్రటరీ జనరల్ కె. మల్లికార్జునరెడ్డి, కన్వీనర్ వి.గంగయ్య, చీఫ్ కో-ఆర్డినేటర్ కె.నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# దిగజారిన వ్యవసాయం

**(మొదటిపేజీ తరువాయి)**

అవగాహనకు వీలుకల్పిస్తోంది.

నివేదిక ప్రకారం దేశంలోని చాలా కుటుంబాలకు ఇప్పటికీ వ్యవసాయం ప్రధాన ఆదాయ వనరు. 2016-17లో దేశంలో 21.17 కోట్ల కుటుంబాలు ఉండగా అందులో గ్రామీణ ప్రాంతాల్లో 10.07 కోట్ల కుటుంబాలున్నాయి. ఇందులో 48 శాతం వ్యవసాయ కుటుంబాలు.

**రైతుపై రుణ భారం..**

ఈ సర్వే చేసేనాటికి గ్రామీణ భారతంలో వ్యవసాయాధారిత కుటుంబాలలో 52.5 శాతం, వ్యవసాయేతర కుటుంబాల్లో 42.8 శాతం రుణ ఊబిలో ఉన్నాయి.వీరిలో మూడో వంతు స్థానిక వడ్డీ వ్యాపారులు, ప్రైవేట్ సంస్థల నుంచి అప్పులు తీసుకోగా సుమారు 60 శాతం మంది బ్యాంకులు, ఇతర గుర్తింపు పొందిన సంస్థల నుంచి రుణాలు పొందారు. అయితే, రుణ మొత్తం సగటు విషయానికి వస్తే, బ్యాంకులు, ఇతర గుర్తింపు సంస్థల నుంచి తీసుకున్నదాని కంటే వడ్డీవ్యాపారులు, ప్రైవేట్ సంస్థల నుంచి తీసుకున్నదే ఎక్కువగా ఉందని నివేదిక వెల్లడించింది.ఈ సర్వే చేసిన నాటికి తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికంగా 79 శాతం వ్యవసాయ కుటుంబాలు రుణ ఊబిలో ఉన్నాయి. 76 శాతంతో ఆంధ్రప్రదేశ్ ఆ తరువాత స్థానంలో ఉంది. కర్ణాటకలో 75 శాతం కుటుంబాలది ఇదే పరిస్థితి. తమిళనాడులో 61 శాతం, కేరళలో 56 శాతం ఉండడంతో దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది.దేశంలోని వ్యవసాయ కుటుంబాల సగటు నెల ఆదాయం రూ. 8,931. అంటే వార్షిక ఆదాయం రూ. 1,07,412. మరోవైపు సగటు అప్పు రూ. 1,04,602 ఉంది. అంటే, రైతు కుటుంబాల ఆదాయం అప్పుల తీర్చడానికి సరిపోగా మిగిలేది నామమాత్రం.వ్యవసాయ కుటుంబాల్లో రుణాలకు ప్రధాన కారణం సాగు పెట్టుబడులే.

**బీమా సౌకర్యం అంతంతమాత్రమే**

సర్వే కాలం నాటికి గ్రామీణ భారత కుటుంబాల్లో నాలుగో వంతు మాత్రమే జీవిత, వాహన, ఆరోగ్య బీమాలు కలిగి ఉన్నాయి.వ్యవసాయ కుటుంబాల్లో 26 శాతం మందికి ఏదో ఒక బీమా ఉంది. గ్రామీణ కుటుంబాల్లో 6 శాతం మాత్రమే ఆరోగ్య బీమా ఉన్నవా రున్నారు. వ్యవసాయ కుటుం బాలకు వచ్చేసరికి ఇది 5 శాతం మాత్రమే.

### రాష్ట్రాలవారీగా వ్యవసాయ కుటుంబాల ఆదాయం
**(సగటున నెలకు రూపాయిల్లో)**

| | |
|---|---|
| జాతీయ సగటు | 8931 |
| ఆంధ్రప్రదేశ్ | 6920 |
| అరుణాచల్ ప్రదేశ్ | 9072 |
| అస్సాం | 9878 |
| బీహార్ | 7175 |
| చత్తీస్‌గఢ్ | 8580 |
| గోవా | 10687 |
| గుజరాత్ | 11899 |
| హరియాణా | 18496 |
| హిమాచల్ ప్రదేశ్ | 11828 |
| జమ్ము | 9355 |
| ఝార్ఖండ్ | 6991 |
| కర్నాటక | 10603 |
| కేరళ | 10927 |
| మధ్యప్రదేశ్ | 7919 |
| మహారాష్ట్ర | 10268 |
| మణిపూర్ | 9861 |
| మేఘాలయ | 10039 |
| మిజోరాం | 9931 |
| నాగాలాండ్ | 9950 |
| ఒడిశా | 7731 |
| పంజాబ్ | 23133 |
| రాజస్తాన్ | 9013 |
| సిక్కిం | 8603 |
| తమిళనాడు | 9775 |
| తెలంగాణ | 8951 |
| త్రిపుర | 7592 |
| ఉత్తర్‌ప్రదేశ్ | 6668 |
| ఉత్తరాఖండ్ | 10855 |
| పశ్చిమబెంగాల్ | 7756 |

## మైనారిటీ యువతకు జాబ్ మేళా



**రాజధాని వార్తలు, గుంటూరు :** మైనారిటీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిచటం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎం.డి హిదాయత్ అన్నారు. గుంటూరులో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26,27 తేదీలలో జాబ్ మేళా ఉంటుందని, 26వ తేదీ బుడంపాడు జి.వి.ఆర్ అండ్ ఎస్ ఇంజనీరింగ్ కాలేజీలో, 27వ తేదీ పొన్నూరులోని చింతలపూడి ఇంజనీరింగ్ కాలేజిలో జాబ్‌మేళా నిర్వహిస్తామని. ఈ కార్యక్రమాలకు స్పీకర్ కోడెల శివప్రసాద్, మంత్రులు పత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, జడ్.పి. ఛైర్‌పర్సన్ జానీమూన్, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, రావెల కిషోర్ బాబు, ఉర్దూ అకాడమి ఛైర్మన్ నౌమాన్ ముఖ్య అతిధిలుగా పాల్గొంటారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది నిరుద్యోగ మైనారిటీ యువతకు దేశంలోని 48 కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగా అవకాశాలు కల్పిస్తామని అన్నారు.

## కొత్తపల్లి గీత కొత్త పార్టీ 'జనజాగృతి'



**రాజధాని వార్తలు, అమరావతి :** అరకు ఎంపీ కొత్తపల్లి గీత 'జనజాగృతి' పేరుతో కొత్త పార్టీని ప్రారంభించారు. విజయవాడలో నిర్వహిం చిన సమావేశంలో పార్టీ పేరు, పతాకం, గుర్తు(లోగో)ను వెల్లడించారు. మార్పుకోసమే ముందడుగు నినాదంతో పార్టీ పనిచేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో రెండు కులాలు, రెండే కుటుంబాలు, ప్రధానంగా ఇద్దరు చేతుల్లోనే రాజకీయం నడుస్తోందని గీత విమర్శించారు. ఇప్పటివరకూ రాజకీయ అవకాశాలు రాని కులాలకు అవకాశం కల్పించేందుకే కొత్తపార్టీని ప్రారంభించానన్నారు. తన పార్టీలో మహిళలకు మూడోవంతు, జనరల్ స్థానాల్లోనూ ఎస్సీఎస్టీలకు టికెట్లు ఇస్తానని.. ఇతర పార్టీలు ఈ సవాల్‌కు సిద్ధమా అని ప్రశ్నించారు.

మీరూ స్పందించండి
మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి
యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు రాజధాని వార్తలు వేదికగా నిలుస్తుంది.
మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా
వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా
ఈ దిగువ ఉన్న వాట్సాప్ నంబర్లకు పంపించండి.
94406 62699

# ఎలాంటి సమాజాన్ని నిర్మిస్తున్నాం...?



వృద్ధాశ్రమంలో నాన్నమ్మను కలుసుకున్న విద్యార్థి



వారిని చూసి కంటినీరు పెడుతున్న మిగతా సభ్యులు



11 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకుని వారిద్దరినే ఫొటోతీస్తున్న కల్పిత్

**ఇప్పుడు మీరు చదవబోయేది కథకాదు.. ఈనెల 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పంపిన ఒక ఫోటో వెనుక జరిగిన హృదయ విదారక సన్నివేశం..**

ఆమె

గుజరాత్‌లోని ఒక జీఎన్‌సీ స్కూలు పాఠశాల యాజమాన్యం విద్యార్థులను మణిలాల్ గాంధీ వృద్ధాశ్రమానికి తీసుకెళ్లింది. అక్కడకు వెళ్లేముందు ఆ స్కూల్ ప్రిన్సిపల్ రీటా పాండ్యా ఆ కార్యక్రమాన్ని కవర్ చేయాలని కల్పిత్ భచేచ్ అనే సీనియర్ పాత్రికేయుడికి ఫోన్ చేశారు.

ఆయన వెళ్లేసరికి పిల్లలంతా ఒక వైపు, పెద్దవాళ్లు మరోవైపు ఉన్నారు. అలా కాదు.. వాళ్లందరినీ కలిసి కూర్చోమని, అప్పుడే ఫొటోలు బాగా వస్తాయని ఆయన చెప్పారు. పిల్లలంతా లేచి పెద్దవాళ్ల వైపు వెళ్లే సమయంలో విద్యార్థిని 'భక్తి 'కళ్లు నీటితో నిండిపోయాయి. మరోపక్క ఓ పెద్దావిడ కూడా ఏడుస్తూ కనిపించారు. ఆ అమ్మాయి పరుగెత్తుకుంటూ వెళ్లి ఆ పెద్దావిడను కౌగిలించుకోగానే అందరూ ఆశ్చర్యపోయారు. ఆ చిన్నారి తన మనవరాలని 'దమయంతి' చెప్పారు. ఆయన వెంటనే ఆయన కెమెరాకు పని చెప్పారు. భావోద్వేగంతో నిండిన ఆ దృశ్యాలను కెమెరాలో బంధించారు. ఈ మధ్య గుజరాత్‌లోని బీబీసీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవానికి ఫోటోలు పంపమంటే ఆయన దాన్ని పంపారు. అయితే ఈ ఘటన 11ఏళ్ల క్రితం... అంటే 2007 సెప్టెంబరు 12న జరిగిందన్నారు.

ఆ రోజు పిల్లలు, పెద్దలు అన్న తేడా లేకుండా అందరూ కన్నీళ్లు పెట్టుకున్నారు' అని కల్పిత్ వివరించారు. నానమ్మ గురించి ఇంట్లో అడిగితే బంధువుల దగ్గర ఉందని ఇంట్లో వాళ్లు చెప్పేవారని ఆ అమ్మాయి తనతో చెప్పినట్లు కల్పిత్ తెలిపారు. కానీ వృద్ధాశ్రమానికి వచ్చిన తర్వాతే ఆ అమ్మాయికి తన నానమ్మ అక్కడే ఉన్నారనే విషయం తెలిసింది. ఆ ఫొటోను మరుసటి రోజు గుజరాత్‌కు చెందిన ప్రముఖ దినపత్రిక 'దైనిక్ భాస్కర్' మొదటి పేజీలో ప్రచురించింది. ఈ ఫోటోపై ఎలాంటి సమాజాన్ని నిర్మిస్తున్నాం.. అనే వ్యాఖ్యాలు రాసి ఉన్నాయి. క్రికెటర్ హర్భజన్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తమ సోషల్ మీడియా అకౌంట్లలో ఈ ఫోటోను షేర్ చేసుకున్నారు. దీన్ని బీబీసీ ప్రచురించడంతో మరోసారి వైరల్‌గా మారింది.

## కాలమ్

### బ్రహ్మ దేవుడితో చిత్రగుప్తుడు మొర

చిత్రగుప్తుడు ఓరోజు బ్రహ్మ దేవుడితో మొరబెట్టుకున్నాడు.
స్వామీ ఈ ఆడవాళ్ళు చేసే వరలక్ష్మి వ్రతం వల్ల చాలా సమస్యలు వస్తున్నాయి.!
వాళ్లేమో వరలక్ష్మీ వ్రతం చేయడం! మీరేమో మరో ఏడు జన్మల వరకి ఆమెకి అతనే భర్త అయేట్టుగా వరమిచ్చేస్తున్నారు.
ఇపుడేమైంది?
అడిగాడు బ్రహ్మ.
ఆడవాళ్లు అదేభర్త కావాలని కోరుకోవడం బానే ఉంది. కానీ
ఎక్కువ మగవాళ్లేమో కొత్త భార్యని కోరుకుంటున్నారు!
ఇక్కడ ఈ ఇద్దర్నీ మేనేజ్ చేయలేక నా చావుకొచ్చింది! అందుకే ఈ స్కీం ఆపేద్దాం ప్రభూ?!
బ్రహ్మదేవుడు కంగారు పడ్డాడు.
ఇది అనాదిగా ఉన్న వ్రతం. దీన్ని తీసేయలేం!!
ఇంతలో నారదుడు అటుగా వచ్చి ప్రాబ్లం అంతావిని దీనికి భూలోకంలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక్కరే సమాధానం చెప్పగలడు! అన్నాడు.
వెంటనే చిత్రగుప్తుడు చంద్రబాబు దగ్గరికెల్లి వరలక్ష్మీ వ్రతం సమస్య నుండి తననెలాగైనా గట్టెంక్కించమని ప్రాధేయపడ్డాడు.
అంతావిన్న బాబు సమస్యని తనదైన శైలిలో పరిష్కరించాడు.
ఎవరైతే అదేభర్త కావాలని కోరుకుంటారో వారికి మళ్లీ అదే అత్తగారిని ప్యాకేజీ కింద ఇస్తామని చెప్పండి.
ఆడవాళ్లెవరూ దానికి ఒప్పుకోరు.!
దాంతో సమస్యనే లేకుండా పోతుంది.....simple.

## మంత్రి అఖిల ప్రియ పెళ్లి..

### లారీనిండా శుభలేఖలు



**రాజధాని వార్తలు నంద్యాల :** ఏపీ పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ పెళ్లి కూతురు కాబోతోంది. తర్వలోనే ఆమె వివాహం చేసుకోబోతున్నారు. మంత్రిగా ఉండి పెళ్లి చేసుకోబోతున్న అఖిలప్రియ తన హోదాకు తగ్గట్టు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేసుకుంటోంది. అఖిల ప్రియ పెళ్లి ఏర్పాట్లపై తాజాగా ఓ జాతీయ పత్రికలో వచ్చిన కథనం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అఖిలప్రియ అతిథులను ఆహ్వానించేందుకు గాను ఓ లారీ లోడ్ శుభలేఖలు తయారు చేయించారని కథనం ప్రచురించింది. వీటన్నింటిలోని నంద్యాల – ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అభిమానులు పార్టీ కార్యకర్తలకు పంచేందుకు నిర్ణయించిందట.. దాదాపు 30వేల కార్డులను ఇందుకోసం ముద్రించినట్టు కథనం సారాంశం..

# అన్నా..నీ అనురాగం...

**కుటుంబ బంధాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే భారతీయులు అన్నాచెల్లెళ్ల అనుబంధానికి మారుపేరుగా ఈ పండుగను ఏర్పాటు చేశారు. దీంతో తమ రక్తబంధాన్ని గుర్తుచేసుకొని జీవితాంతం ఒకరి కష్టాల్లో మరొకరు సహకరించుకుంటారని వారి భావన. యువతులపై చెడు భావనలు రాకుండా కూడా రాఖీ రక్షణగా నిలుస్తుంది.**



మతాలకు కులాలకు అతీతంగా ప్రజలంతా జరుపుకునే పండుగ రాఖీ పండుగ. 'రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. కొంతకాలం క్రితం వరకూ ఉత్తర, పశ్చిమ భారతదేశాలలో ఈ పండుగను ఇప్పుడు దేశమంతా జరుపుతున్నారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముల్లు జరుపుకునే అభిమానంగా జరుపుకునే పండుగ.

**పురుషోత్తముడి భార్య–అలెగ్జాండర్ రాఖీ**

గ్రీకు యువరాజు అలెగ్జాండర్ క్రీస్తు పూర్వం 326లో భారత దేశంపై దండెత్తుతాడు. గొప్పవైభవంతో తలతూగుతున్న భారత్‌ను జయించడం అలెగ్జాండర్ లక్ష్యంగా పెట్టుకుంటాడు. దీంతో పురుషోత్తముడి శత్రు రాజు అంబి, అలెగ్జాండర్‌ను భారతదేశంపై దండెత్తాలని ఆహ్వానిస్తాడు. పురుషోత్తముడు యుద్ధానికి సిద్ధమవుతాడు. యుద్ధం హోరాహోరీ జరుగుతుంది. అనుకున్నంత తేలిగ్గా జయించడం కుదరదని అలెగ్జాండర్ భావిస్తారు. అయితే పురుషోత్తముడి ధైర్యసాహసాలు అలెగ్జాండర్‌ను ఆకట్టుకుంటాయి. అదే సమయంలో రాఖీపూర్ణిమ సందర్భంగా పురుషోత్తముడి భార్య అలెగ్జాండర్‌కు రాఖీ కడుతుంది. అలెగ్జాండర్ ఆమెను చెల్లిగా భావించి యుద్ధాన్ని విరమింపచేస్తాడు.

# రాజధాని క్లాసిఫైడ్స్

## నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

**నీరుకొండ**
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్:9440662699

## ఇతరములు

ఓంశ్రీ సాయిరాం రిజిస్ట్రేషన్ కన్సల్‌టెన్సీ & సర్వీసెస్ అన్ని రకముల దస్తావేజులు, అగ్రిమెంట్లు వ్రాయబడును. స్టాంపులు అమ్మ బడును. అన్ని రకముల మోటారు వాహనములకు ఇన్సూరెన్స్ కట్టించు కొనబడును.
**పాపన చక్రవర్తి డాక్యుమెంట్ రైటర్**
ఫోన్ 9502424704, 08645 244992
సబ్ – రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురు, తుళ్లూరు

**వెంకటపాలెం**
సాయిలాస్య రియల్‌ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సెల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 95151 53939

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

**రాయపూడి**
రియల్‌ఎస్టేట్ క్రయ, విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 98484 42436

**రాయపూడి**
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

## షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

## హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ.ఎన్.టి డా॥ రెహమాన్
ఫోన్: 0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్ డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866–2436647

**విశాఖపట్నం**
చింతలూరు ఆయుర్వేద డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

## వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

**నీరుకొండ**
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

## విద్యా సంస్థలు

**ఐనవోలు**
విఐటీ–ఏపీ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2370444

**నీరుకొండ**
ఎస్ఆర్ఎమ్ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2343000


**గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.**

**- మేనేజర్**

ప్రకటనలకు సంప్రదించండి 7680994755


# సరిలేరు నాకెవ్వరూ...

క్రీడలు



పీవీ సింధు ఆదాయంలో క్రికెట్, టెన్నిస్ స్టార్లను వెనక్కు నెట్టిన బ్యాడ్మింటన్ స్టార్ క్రీడాకారిణి.. వారానికి రూ.1.13 కోట్లు ఆమె సంపాదన. ఈ వారం మొదట్లో ఫోర్బ్స్ అత్యధిక మొత్తం సంపాదిస్తున్న మహిళా అథ్లెట్ల జాబితా విడుదల చేసింది. ఇందులో టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ టాపర్‌గా నిలవడంలో ఆశ్చర్యమేమీ లేదు. కానీ అదే జాబితాలో ఏడో స్థానంలో ఉన్నది

పూసర్ల వెంకట సింధు. ఈ తెలుగు క్రీడాకారిణి 2016లో రియో ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించి భారత్‌లో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.ఆమె ఆటల్లో గెలుపు ద్వారా గత ఏడాది అయిదు లక్షల డాలర్లు సంపాదించారు. కానీ ఎండార్స్ మెంట్స్ ద్వారా మాత్రం ఆమెకు అంతకన్నా చాలా ఎక్కువ మొత్తం వచ్చింది. ఆమెకు 80 లక్షల డాలర్ల విలువైన స్పాన్సర్‌షిప్‌లు వచ్చాయి.అంటే ఆమెకు వారానికి 1.63 లక్షల డాలర్ల సంపాదన అందుతోం దన్నమాట. రూపాయల్లో చెప్పాలంటే ఈమె వారానికి 1.13 కోట్లు ఆర్జిస్తున్నారు. ఇది ఆగస్టు 22కి డబ్ల్యూటీఏ (ఉమెన్స్ టెన్నిస్ అసోసియేషన్) ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో ఉన్న టెన్నిస్ క్రీడాకారిణి సిమోనా హలెప్ ఆదాయం కన్నా ఎక్కువ.ఒలింపిక్స్‌కి ముందు సింధు స్పాన్సర్స్ కోసం పలువురిని సంప్రదించగా.. చాలా మంది ఆమెను 'మీరు ఎవరు?' అని అడిగారట. ఈ మేరకు సింధూ వాణిజ్య విషయాలు చూసుకుంటున్న బేస్‌లైన్ వెంచర్స్ గ్రూప్ ఎండీ తుహిన్ మిశ్రా 2017లో సీఎన్‌బీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.సింధూ ఒలింపిక్స్‌లో రజతం గెలిచాక ఆమెకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి 13 కోట్ల రూపాయలు నగదు బహుమతులుగా అందాయి.

ఇదే ఒలింపిక్స్‌లో సింధుపై గెలిచి గోల్డ్ కొట్టిన మారిన్‌కి స్పెయిన్‌లో లభించిన నగదు బహుమతుల విలువ రూ.70 లక్షలు.హైదరాబాద్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ బీఎండబ్ల్యూ కారును కూడా సచిన్ చేతుల మీదుగా బహూకరిం చింది.ఈమె స్పాన్సర్‌షిప్‌లు క్రికెటర్లనూ మించిపోయాయి. ఒక్క కోహ్లీ తప్ప. సింధుకు స్పాన్సర్ల జాబితాలో బ్రిడ్జ్ స్టోన్ టైర్లు, స్పోర్ట్స్ డ్రింక్ గటోరాడే, మూవ్, మింత్రా, నోకియా, పానసోనిక్, తేనె ఉత్పత్తి సంస్థ ఏపీఐఎస్ హిమాలయ, హెర్బల్ డ్రింక్ ఓజశ్విత, బ్యాంక్ ఆఫ్ బరోడా, సీఆర్పీఎఫ్, వైజాగ్ స్టీల్ ఉన్నాయి.

## పవన్ ప్రచార రథం రెడీ




**రాజధానివార్తలు డెస్క్ –అమరావతి :** మొన్నటివరకు అందుబాటులో ఉన్న కార్లలో తిరిగారు. ఏ ఊరిలో ఎక్కడ బస దొరికితే అక్కడే రాత్రిళ్లు గడిపారు. ఇకపై ఇలాంటివి ఉండవు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కోసం ఓ లగ్జరీ ప్రచార రథం రెడీ అవుతోంది. పవన్ భవిష్యత్ పర్యటనలన్నీ ఇకపై ఈ వాహనం పైనే. పవన్ పై అభిమానంతో అతడి మిత్రుడు, టీవీ99 యజమాని తోట చంద్రశేఖర్ ఈ వాహనాన్ని సిద్ధం చేస్తున్నారు. మరికొన్ని రోజుల్లో జనసేనానికి ఇది అందుబాటులోకి వస్తుంది. కారవాన్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా అన్ని హంగులు ఇందులో ఉన్నాయి. ప్రముఖులతో సమావేశాలు జరుపుకోవచ్చు. కావాల్సినప్పుడు విశ్రాంతి తీసుకోవచ్చు. టీవీ, ఇంటర్నెట్ లాంటి సకల సౌకర్యాలు ఈ ప్రచార రథంలో ఉన్నాయి.ప్రస్తుతం ఏపీ రాజకీయ నాయకుల్లో అత్యంత ఖరీదైన ఇలాంటి వాహనం చంద్రబాబు దగ్గర ఉంది. వైసీపీ అధినేత జగన్ వద్ద కూడా ఇలాంటి ఓ వాహనం ఉన్నప్పటికీ, అది పాతది. రాబోయే ఎన్నికల కోసం లోకేష్ కూడా ఓ ఖరీదైన ప్రచార రథాన్ని సిద్ధం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. పవన్ కోసం ఇప్పుడు రెడీ అవుతున్న బస్సును తలదన్నేలా అది రూపుదిద్దుకోనుంది.

## 'గోల్డెన్ స్వీట్' కిలో రూ.9,000




సూరత్‌లోని '24 క్యారెట్' అనే మిఠాయి దుకాణ యాజమాన్యం 25 వ వార్షికోత్సవం సందర్భంగా తయారు చేసిన ఈ స్వీట్ స్థానికంగా పాపులరైంది. 'గోల్డెన్ స్వీట్' అనే పేరుకు తగ్గట్టుగానే ఈ స్వీట్‌కు బంగారు పూత పూశారు. దీని కోసమే ప్రత్యేకంగా స్పెయిన్ నుంచి కేసరి తెప్పించామని తయారీదారులు చెబుతున్నారు.చక్కని పోషక విలువలు ఉండేలా "అత్యంత నాణ్యమైన జీడిపప్పును వాడాం. మరీ ముఖ్యంగా శుద్ధమైన బంగారు రేకు ఈ స్వీటుకు చుట్టాం" అని దుకాణం నిర్వాహకుడు రోహన్ చెప్పారు.ఐదు వెరైటీలలో గోల్డెన్ స్వీట్ తయారు చేసినట్టు ఆయన వివరించారు. ఆభరణాల కంటే, ఆహార పదార్థాల్లో బంగా రం వాడటం చాలా ఖరీదుతో కూడుకున్న విషయమని ఆయన అంటున్నారు. ఎందు కుంటే.. అది కడుపులోకి వెళ్తుంది. అందుకు బంగారాన్ని బాగా శుద్ధి చేసి తినదగిన పదార్థంగా చేయాలి. ఇదంతా చేయడం వల్ల ఖర్చు పెరుగుతుందని చెబుతున్నారు. 'డైమండ్ హబ్'గా ప్రసిద్ధి చెందిన సూరత్ నగరంలో స్వీట్లకూ ప్రత్యేక స్థానం ఉంది.

# శాంతి కపోతం కోఫీ అన్నన్



ఐక్యరాజ్య సమితి మాజీ సెక్రటరీ జనరల్ కోఫీ అన్నన్ (80) ఈనెల 18న మరణించారు. ఈ వార్తను కోఫీ అన్నన్ స్వచ్ఛంద సంస్థతెలిపింది. మానవతా దృక్పథంతో చేసిన పనులకు గానూ ఆయన నోబెల్ శాంతి బహుమతి అందుకున్నారు. ఎక్కడైతే వ్యథలు, అవసరాలు ఉన్నాయో... అక్కడికి ఆయన కదిలి వెళ్లేవారు. తన సానుభూతి, కారుణ్యంతో కోట్లాది హృదయాలు గెలిచారు. తనకంటే ఇతరులకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. అన్ని పనులనూ నిస్వార్థంగా చేసేవారు' అని అన్నాన్ సంస్థ తన ప్రకటనలో తెలిపింది.ఐరాస సెక్రటరీ జనరల్ పదవి చేపట్టిన తొలి నల్ల జాతీయుడు ఆయనే. 1997 నుంచి 2006 మధ్య రెండు దఫాలు ఆయన ఆ బాధ్యతలు నిర్వహించారు. తరువాత ఆయన సిరియాకు యూఎన్ ప్రత్యేక రాయబారిగా సేవలందించారు. ఆ క్రమంలో సిరియా యుద్ధానికి శాంతియుత పరిష్కారం కల్పించే దిశగా ప్రయత్నాలు చేశారు.ఇరాక్ యుద్ధం జరుగుతున్న సమయంలో, హెచ్ఐవీ/ఎయిడ్స్ విజృంభిస్తున్న రోజుల్లో అన్నాన్ ఐరాస చీఫ్‌గా బాధ్యతలు నిర్వహించారు.

1938లో ఆఫ్రికాలోని కుమాసి నగరంలో కోఫీ అన్నాన్‌తో పాటు ఆయన సోదరి ఎఫువా అటా కవలలుగా కూడా జన్మించారు. ఆయన పూర్తి పేరు కోఫీ అటా అన్నాన్. 'అటా' అంటే కవలలు అని అర్థం.అన్నాన్‌ది చాలా సంపన్న కుటుంబం. ఆయన తాతలు తరతరాలుగా రాజకీయాల్లోనే ఉన్నారు. ఆయన తండ్రి ప్రావిన్షియల్ గవర్నర్‌గా పని చేశారు.అన్నన్ 19వ పుట్టినరోజుకు సరిగ్గా రెండ్రోజుల ముందు ఆయన దేశం బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొంది, స్వతంత్ర 'ఘనా' ఏర్పడింది.అమెరికాలోని మాకాలెస్టర్ కాలేజీలో చదువుకున్న అన్నాన్, తన కెరీర్‌ను ఐరాసలోనే మొదలుపెట్టారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ)లో బడ్జెట్ ఆఫీసర్‌గా మొదలైన ఆయన ప్రస్థానం నాలుగు దశబ్దాల్లో ఐరాస జనరల్ సెక్రటరీగా ఎదిగే వరకూ సాగింది.

1962: జెనీవాలోని ఐరాస కార్యాలయంలో పనిచేయడం మొదలుపెట్టారు.
1965: టీటీ అలాకిజాను పెళ్లి చేసుకున్నారు. వాళ్లకు ఇద్దరు పిల్లలు. ఒక అమ్మాయి. ఒక అబ్బాయి.
1984: మొదటి భార్యకు విడాకులు ఇచ్చిన అనంతరం నానె లాగెర్‌గ్రెన్‌ను వివాహం చేసుకున్నారు.
1991: ఆయన కవల సోదరి ఎఫువా చనిపోయారు.
1993: ఐరాస శాంతి పరిరక్షక కార్యకలాపాల విభాగానికి హెడ్‌గా మారారు.
1997: ఐరాస 7వ సెక్రటరీ జనరల్‌గా నియమితులయ్యారు.
2001: నోబెల్ శాంతి పురస్కారాన్ని అందుకున్నారు. 2006: 10ఏళ్ల తరువాత ఐరాస సెక్రటరీ జనరల్ పదవి నుంచి వైదొలిగారు.
2007: కోఫీ అన్నాన్ ఫౌండేషన్‌ను స్థాపించారు.
2012: శాంతి, మానవ హక్కుల న్యాయవాదుల సంఘం 'ది ఎల్డెర్స్'కు చైర్మన్‌గా మారారు

# విపత్తులంటే కన్నీళ్లే కావు.. మహోన్నత మానవత్వం కూడా..

ఆకాశంలో గద్దను చూసి కోడి తన పిల్లలను రెక్కల కింది దాస్తుంది. అలాగే విపత్తుల్లో మనుష్యులంతా ఒక్కటై మానవత్వం అనే బంధంతో సాయం అందిస్తారు. ప్రకృతి విపత్తులు మన ఆస్తులను నష్టం చేస్తుందేమోగాని మనుష్యుల మధ్య ప్రేమాభిమానాలకు మాత్రం ఏ మాత్రం నష్టపరచలేదు.. కేరళ వరదల్లో అనేకమంది తమ శక్తిమేరకు ఉన్న వన్నీ ఇచ్చి ఎంతగా ఎదిగిపోయారో.. సాటి మనుష్యులపై వారికున్న అవాజ్యమైన ప్రేమను ఆవిష్కరించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు..

కేరళ భారీ వర్షాలు, వరదల మధ్య కేజే జయదీప్ తన వివాహాన్ని రద్దు చేసుకున్నాడు.. అంతేకాదు.. పెళ్లికోసం ఉంచుకున్నవన్నీ బాధితులకు ఇచ్చి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు.. విష్ణుచక్రవర్తి ఒక బ్లాంకెట్ వ్యాపారి ప్రకృతి విపత్తులో సర్వంకోల్పోయిన వారిని చూసి ఆయన తనదగ్గరున్న కంబళిలన్నీ ఇచ్చి తన మనస్సును శాంత పరచుకున్నాడు. మత్స్యకారుడు కేపీ జైస్వాల్ మోకాలి లోతులో ఉన్న ఆడవాళ్లు పడవలోకి ఎక్కలేకపోతున్నారని, అమ్మలను, అక్కచెల్లెళ్లకు తన వీపును మెట్టుగా చేసి వాళ్లను పడవలోకి ఎక్కించాడు.. ఇతన్ని గురించి ఎంత చెప్పినా తక్కువే.. క్షణాల్లో బ్రిడ్జి కొట్టుకుపోతుందనగా, జ్వరంతో బాధపడుతున్న బాలుడిని తండ్రి నుంచి తీసుకొని 26 సెకన్లలో ఆవలి గట్టుకు చేర్చిన వీరుడు..భద్రతాదళాలకు చెందిన కన్హయకుమార్.. వెంటనే బాలుడిని ఆసుపత్రికి పంపి వైద్యసహాయం అందేలా చేశారు కుమార్..

కలెక్టర్లంటే ఆదేశాలు మాత్రమే జారీ చేస్తారనుకుంటే పొరపాటేనని అవసరమైతే కూలీలుగా మారతారని దేశానికి చాటి చెప్పిన వారు జి రాజమణిగం, ఉమేష్ ఐఏఎస్‌లు. వాయినాడ్ కలెక్టరేట్ వద్ద వరదబాధితులకు సరఫరా చేసేందుకు బస్తాలు వస్తే వాటిని తమ వీపులపై మోసి తమ కర్తవ్యాన్ని నిరవధికంగా నిర్వహించి పలువురి ప్రశంసలు పొందారు. కమాండర్ విజయ్ నిండు గర్భిణీని హెలికాప్టర్ ద్వారా రక్షించి సకాలంలో ఆసుపత్రిలో చేర్చడం ద్వారా తల్లీబిడ్డలను రక్షించాడు..బాధితులకు పంపాల్సిన బట్టలు, ఇతర వస్తువులను పకడ్బందీగా పంపేందుకు ఇన్ఫోసిస్ సుధామూర్తి అవిశ్రాంతంగా పర్యవేక్షిస్తున్నారు. 8 ఏళ్ల చిన్నారి ఎప్పటి నుంచో సైకిల్ కొనుక్కోవాలని దాచుకుంటున్న రూ. 8 వేలను బాధితులకు ఇచ్చింది. ఇది స్థానికులనే కాదు.. సాక్షాత్తూ హీరోహోండా కంపెనీ యాజమాన్య హృదయాలను కూడా కదిలించింది. అందుకే ఆమెకు ఉచితంగా సైకిల్ ఇవ్వడానికి ప్రతి ఏడాది ఆమెకు ఒక బైక్ ఇవ్వడానికి ఆకంపెనీ ముందుకొచ్చింది. కేరళలోని పత్నంతిట్టలోని పాస్టర్ వందల్లో చనిపోయిన వారిని పాతి పెట్టేందుకు తనకున్న 25 సెంట్ల స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు..వరద బాధితులను చూసి మనస్సు అల్లకల్లోలమవుతోంది, సాయం చేయడానికి



నాదగ్గర ఏమీ లేదని ధోనీ సినిమా హీరక్ష సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌కు శుభంరాజన్ (66) అనే అభిమాని లేఖరాయడంలో ఆయన కోటి రూపాయలను అభిమాని పేరుమీద బాధితులకు అందించి సంభ్రమాశ్చర్యాలకు లోను చేశాడు.



దాదాపు 15 రోజులుపాటు కురిసిన భారీవర్షాలకు రాష్ట్రం అస్తవ్యస్తం కాగ, త్రివిధ దళాలు, ఎన్‌డీఆర్ఎఫ్, స్వచ్ఛంద సంస్థలు ఎంతో సాయం అందించాయి. ఈలూర్‌లో నీళ్లమధ్యలో సాయం కోసం ఎదురుచూస్తున్న వారికి దేవుళ్లా కనిపించారు ఘటక్ ప్లాటూన్‌కు చెందిన జవాన్లు. ఒక్క ఆగస్టు 15 నాడే వారు 500 మందిని రక్షించారు. ఆగస్టు 14 నుంచి 17 వరకు వారి విస్తృత సేవలు అందించారు. వారంతా పిల్లలకు, మహిళలకు అండగా నిలిచారు. పడవలు కూడా వెళ్లలేని ప్రాంతాల్లో తాడులు ఉపయోగించి బాధితులను ఆదుకున్నారు. గుర్ఖారైఫిల్స్‌కు చెందిన కెప్టెన్ రిషవ్ జమ్వాల్ కిడ్నీవ్యాధి గ్రస్తురాలైన 20రోజుల బిడ్డకు సకాలంలో వైద్యం అందించగలిగాడు.. భద్రతా దళాలు ఇంకా ఆ రాష్ట్రంలో పనిచేస్తున్నాయి.. తాగు నీరు,



వీపును మెట్టుగా చేసిన జైస్వాల్

ఆహారం, బట్టలు, అత్యవసర మందులను వారు విరివిగా అందిస్తున్నారు. విపత్కర సమయాల్లో ముందుండి, అన్ని పరిస్థితులను చక్కబరచి వెళ్లే భద్రతాదళాలు మనకుండటం ఎంతో గర్వకారణం..కొన్ని చోట్ల జర్నలిస్టులు కూడా వరదబాధితులుగా మారిపోయారు. మరికొంత మంది రోజుల తరబడి వర్షంలో తడుస్తూ, నడుము లోతు నీళ్లలో నడుస్తూ ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందుంచిన జర్నలిస్టులకు రుణపడ్డాం...కర్ణాటక వరదల్లో సహాయ సహకారాలు అందించిన హీరోలందరికీ హేట్సప్...

తాజాగా భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్



బస్తాలు మోస్తున్న కేరళ కలెక్టర్లు

కోహ్లీ, ఆయన సతీమణి అనుష్క శర్మ కేరళ బాధితులకు కోసం సహాయక సమాగ్రితో పాటు... ఆహారం లేక విలవిల్లాడుతున్న మూగ జీవాల కోసం ఓ ట్రక్కు నిండా ఆహార వస్తువులు నింపి పంపినట్టు సమాచారం. మూడో టెస్టులో టీమిండియా సాధించిన విజయాన్ని ఈ మ్యాచ్‌లో అందిన రూ.1.26 కోట్ల ప్రైజ్ మనీని కేరళ వరద బాధితులకు విరాళంగా ప్రకటించాడు. సినిమా నృత్యాల్లో నూతన ఒరవడిని తీసుకొచ్చిన లారెన్స్ కోటి రూపాయలను శనివారం ముఖ్యమంత్రికి అందించి, స్వయం సేవకు కేరళ ప్రభుత్వాన్ని అనుమతి కోరతానన్నారు. భారీ వర్షాలు మొదలైనప్పటి నుంచి తిరువనంతపురంలోని కేంద్రకారాగార ఖైదీలు 40 వేల నుంచి 50 వేల చపాతీలు కూరలు తయారు చేసి బాధితులకు అందించగలిగారు. చెన్నై వరదల్లో కూడా ఇదేవిధంగా వారు సాయం చేశారు. కేరళ, అలపుళ జిల్లాలో 25 మంది పాక నిపుణులతో తాత్కాలిక వంటశాలను అక్షయపాత్ర ప్రారంభించింది. రోజూ 25 వేల మందికి ఉదయం టిఫిన్‌తో పాటు రెండు పూటలా భోజనాన్ని సమకూరుస్తున్నారు. ఇదే కేంద్రం నుంచి రోజుకు 70 వేల చపాతీలను సిద్ధం చేస్తున్నట్లు అక్షయపాత్ర ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు చంచలపతి దాస్ వెల్లడించారు.శ్రీచైతన్య టెక్నో స్కూల్స్, తమిళనాడు విభాగం కోటి రూపాయల విరాళాన్ని, మరో రూ.25 లక్షల విలువ చేసే తినుబండారాలు, వంట సామాగ్రి, శానిటరీ ఉత్పత్తులు, దుస్తులు, బెడ్‌షీట్లు, మందులను కేరళకు పంపించింది. ఇద్దరు దంపతులను కాపాడిన ఓ కేరళ దివ్యాంగుడు విశేష ప్రశంసలు అందుకుంటున్నాడు. పతనంతిట్ట సమీపంలోని ఒధెరా గ్రామంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇంటిని వరదనీరు ముంచెత్తడంతో ఇద్దరు దంపతులు బయటికి రాలేకపోయారు. పరిస్థితి చేయిదాటి పోతుండడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ అక్కడే ఉండిపోయారు. దీంతో రెండు కాళ్లూ పనిచేయని సిన్నా దురై... వారిని కాపాడేందుకు అప్పటికప్పుడు ఓ తెప్ప తయారుచేశాడు. దాని ఆధారంగా వారు ఒడ్డుకు చేరేలా సహాయం చేశాడు. తర్వాత కొద్ది సేపటికి అక్కడికి చేరుకున్న సహాయక సిబ్బంది తమ అందరినీ సురక్షిత ప్రాంతానికి తీసుకుని వెళ్లారని సిన్నా దురై వెల్లడించాడు.

– ఖాన్

## కేరళ వెతలు



కేరళలో ఎటుచూసినా నీళ్లే. ఎవరిని కదిలించినా కన్నీళ్లే. కరెంట్ లేక చీకటి రాజ్యమేలుతోంది. రవాణా సౌకర్యం స్తంభించింది. గృహాల నిండా ఇసక, బురద. ఇదో పీడకల కంటున్నట్టుగా ఉందే తప్ప, నిజమని నమ్మలేని దుస్థితి. ఆహార పదార్థాలు కొట్టుకుపోవడంతో తినడానికి తిండి, కంటికి నిద్ర కరవు. సైన్యం, మత్స్యకారులు తీసుకొచ్చే ఆహార పొట్లాల కోసం చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎదురు చూపులు. కడుపులో ఆకలి కేకలు. ఈ పరిస్థితిలో ఎంగిలి మెతుకులు విసిరినట్లు 600 కోట్లు విసిరి కేంద్రం చేతులు దులుపుకోవడంతోపాటు విదేశీ సాయాన్ని అందుకోకూడదంటూ ఆదేశాలు జారీచేయడం దేశంప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది. తమ దేశంలో ఆరాష్ట్రం వారి సేవలకు మెచ్చిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్సు ప్రభుత్వం 700 కోట్ల రూ. ఆర్థిక సాయం ప్రకటించింది.

## నెటిజన్ల ఫైర్

జైస్వాల్ మోకాళ్లు, చేతులతో వీపును మెట్టుగా చేసి మహిళలు, పిల్లలను బోటులోకి పంపుతున్నప్పుడు ఒక మహిళ తన బూట్లతో అతనిపై కాలు పెట్టడం నెటిజన్లకు ఆగ్రహంకలిగించగా, ఒక వ్యక్తి రెడ్ షర్టును గాలిలోకి చూపగా హెలికాప్టర్ పైలెట్ కిందికి తాడువేసి అతన్ని రక్షిస్తుండగా అతడు సెల్‌ఫోన్‌లో సెల్ఫీ తీసుకోవడంపై సోషల్ మీడియాలో తిట్లు కురిశాయి. ఆవు మాంసం తినటం వలన స్త్రీలను అయ్యప్ప దేవాలయంలో ప్రవేశానికి అనుమతి ఇవ్వటం వల్లనే దేవుడు ఆగ్రహించి కేరళను ప్రకృతి విలయం పాలు చేసాడని సంఘ పరివార శక్తులు ప్రచారం చేయించడంపై వారు భగ్గుమంటున్నారు. పశుమాంసం తినేవాళ్లే మానవత్వంతో రూ. 700 కోట్లు ఇవ్వడానికి ముందుకొచ్చారని జవాబిస్తున్నారు. గుజరాత్ వరదల్లో కాషాయవర్గాలు చేసిన సాయాన్ని పోస్టింగ్ చేయడంపై వ్యతిరేకతలు వస్తున్నాయి.

## ప్రకృతి ప్రకోపానికి కారణం



ఇది ఏ దేవుడి శాపం కాదు.. ప్రకృతి శాపం మాత్రమే.. సామాజిక వన విభాగం వాళ్ళు పశ్చిమ కనుమల్లో పరిశోధనలు నిర్వహించి రిపోర్టు ఇవ్వమని ప్రొఫెసర్ గాడ్గిల్‌ను కోరారు. ఆయన తన సుదీర్ఘ పరిశోధనలనంతరం, అటవీ నిర్మూలన, క్వారీలు తవ్వేయడం, నదుల నుంచి ఇసుక తరలింపు, పొలాలను జనవాసాలుగా మార్చటం లాంటి చర్యలతో ఎన్నడూ చూడని వరదలు, కొండచరియలు పడడం లాంటివే కాకుండా, దీని పరిణామం విపరీతంగా ఉంటుందని 2 వేల పేజీలు రిపోర్టు ఆయన భారత ప్రభుత్వానికి సమర్పించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టమని వేడుకొన్నారు. అయితే వామపక్షాలు, మితవాద పార్టీలు ఆయన్ను తిట్టకూడని తిట్లు తిట్టి పశ్చిమ కనుమల్లో ఆందోళనలు నిర్వహించారు. దీంతో ఆయన అవమానంతో మిన్నకుండిపోయారు, అవకాశవాద రాజకీయ నాయకుల వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని అడవుల నరికివేతను నివారించలేకపోవడం, ముఖ్యంగా పర్యావరణపరంగా సున్నితమైన పర్వత ప్రాంతాలను సంరక్షించడంలోని వైఫల్యమే ఈ పరిస్థితికి కారణమని పర్యావరణ శాస్త్రవేత్తలు అంటున్నారు.

ఈ ఘటనతో భారతీయులందరూ ఓ పాఠం నేర్చుకోవాలి. స్వార్థంతో ప్రకృతిని కబలిస్తే, మనల్ని కబళించడానికి ఏదో ఒక రోజు భూమ్యాకాశాలు ఏకమౌతాయి. పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుంది..

**(ప్రొఫెసర్ గాడ్గిల్ రిపోర్టుపై ఆసక్తిగల వాళ్ళు, గూగుల్ లో వేదికితే పూర్తి రిపోర్టు పిడిఎఫ్ ఫార్మాట్లో ఉంది).**

## విదేశీ సాయం ఎందుకు వద్దు ?

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రూ.700కోట్లను కేరళకు అందించేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని కేరళ ముఖ్యమంత్రి విజయన్ స్వయంగా వెల్లడించారు. కానీ కేంద్రం దానికి మోకాలడ్డుపెట్టింది. ప్రభుత్వం ఇప్పటిదాకా విదేశీ సహాయాన్ని స్వీకరిస్తున్నట్లు ప్రకటించలేదు. దాంతో సోషల్ మీడియాలో ఈ అంశంపై విమర్శలు వెల్లువెత్తాయి. కేరళలో ప్రజలకు ఆహారం, దుస్తుల అవసరం చాలా ఉంది. భారీ సంఖ్యలో ఇళ్లు దెబ్బతిన్నాయి. వాటికి మరమ్మతులు చేయాలి. నీళ్లు, విద్యుత్, రవాణా వ్యవస్థలను పునరుద్ధరించాలి. వీటిన్నింటికీ చాలా ఖర్చవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆ సహాయాన్ని ఎందుకు స్వీకరించకూడదనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి.2004 సునామీ సమయంలో మొదట భారత ప్రభుత్వం విదేశీ సాయాన్ని తిరస్కరించింది. కానీ తరువాత ఆ సాయం తీసుకోక తప్పలేదు. ఒక నివేదిక ప్రకారం సునామీ సమయంలో అందిన ఆర్థిక సాయంలో 70శాతం విదేశాల నుంచి వచ్చిందే. విదేశీ సాయాన్ని తీసుకోకూడదని ఏ చట్టంలో ఉందంటూ కేరళ ముఖ్యమంత్రి విజయన్ సూటిగా ప్రశ్నిస్తున్నారు. పార్టీలకు అతీతంగా కేరళలోని రాజకీయ పార్టీలన్నీ కేంద్రం తీరును తప్పు పడుతున్నాయి.



GOVERNMENT OF KERALA

36528/Funds-2/18/Fin

Finance Fund Department
Thiruvananthapuram
Dated 17-08-2018

From:
The Principal Secretary(Finance)
Govt. Secretariat,
Thiruvananthapuram.

To:
Mr sairam,
Tirupati

Sir/Madam,

Sub : Contribution received towards Chief Minister's Distress Relief Fund - Receipt Forwarding- Reg.

Please find enclosed receipt for your valuable contribution towards Chief Minister's Distress Relief Fund through electronic transfer No 3904222176013 for ₹. 500 /- (Rupees Five Hundred only)

Thanking you

Yours faithfully
Principal Secretary (Finance)

Encl Receipt No 80015344649387 dated 17-08-2018 for ₹. 500 /-

**ప్రస్తుత పరిస్థితుల్లో సాయం చేయడంకంటే, అది ఏమాత్రం నిజమైన బాధితులకు, శరణార్థులకు చేరుతుందనే అనుమానం ప్రతి ఒక్కరి మనసులను కెలుకుతోంది. ఈ నేపథ్యంలో కేరళ వరద బాధితుల సహాయార్థం పంపిన ప్రతిరూపాయి తమకు చేరిందంటూ కేరళ ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి పంపిన వారి పేరుతో రిసిప్ట్ రావడం, ప్రభుత్వం తమ వెబ్‌సైట్లో విరాళాలను ప్రకటించడం ప్రశంసనీయం.**

## రాష్ట్రాల సాయం

తెలంగాణ రాష్ట్రం తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 25 కోట్లు, రూ.2.5 కోట్ల విలువైన తాగునీటి శుద్ధి యంత్రాలు, 50 మెట్రిక్ టన్నుల బియ్యం పంపగా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,ఢిల్లీ ఆప్ ప్రభుత్వాలు రూ. 10 కోట్ల సాయం ప్రకటించారు. బీహార్ నితీష్ ప్రభుత్వం రూ.10 కోట్లు,ఒడిశా ప్రభుత్వం రూ. 10 కోట్లతోపాటు 245 బోట్లు, పంజాబ్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ రూ.10 కోట్లు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, రూ.5 కోట్లు, చత్తీస్‌ఘడ్ రూ.3కోట్లు మణిపూర్ రూ. 2 కోట్లు,ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపగా, కేరళకు చెందిన ఎన్ఆర్ఐ యూసఫ్ అలి రూ. 5 కోట్లు, ప్రముఖ టెలివిజన్ సంస్థ స్టార్ రూ. 2 కోట్లు, తమిళనాడు డీఎంకే కోటి రూపాయలు, అక్కడి సన్‌నెట్‌వర్క్ మరో కోటి వరదబాధితుల సహాయార్థం అందించారు. అమితాబచ్చన్ రూ. 51 లక్షలు, షారూఖ్ రూ. 21 లక్షలు ప్రకటించారు. సత్యమేవ జయతే సినిమా సక్సెస్‌ను జరుపుకోకుండా ఆ డబ్బును కేరళ వరద బాధితులకు ఇస్తానని హీరో జాన్ అబ్రహాం తెలిపారు. కేరళలోని కజికుళం, ఎర్నాకుళం గుడులలోని హుండీలను ప్రభుత్వానికి ఇచ్చేందుకు ఆయా ఆలయాలు ముందుకొచ్చాయి. టీవీయస్ సంస్థ కోటిరూపాయల ఆర్థిక సాయం ప్రకటించింది. తమిళ హీరో విజయ్ రూ. 14 కోట్లు సాయం ప్రకటించి హీరోలకే హీరో అనిపించుకున్నాడు. పవన్‌కల్యాణ్ రూ. 2కోట్లు, జగన్ రూ. 1కోటి ప్రకటించారు. రిలయన్స్ ఫౌండేషన్ రూ. 21కోట్ల నిధులను ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌కు అందిస్తున్నట్లు ప్రకటించగా, మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 160 క్యాంపుల్లోని 50 వేలమంది తినేందుకు ఆహారం, శానిటరీ నాప్‌కిన్స్ అందించామని, అంతేకాకుండా రూ. 7.5 లక్షల విలువచేసే వస్త్రాలు, 1.5 లక్షల పాదరక్షలు, కిరాణా సరుకులను మహారాష్ట్ర ప్రభుత్వానికి అందించామని పేర్కొంది. ట్రూజెట్ ఎయిర్‌వేస్ మూడు రోజుల పాటు ఉచిత రవాణా అందించింది.

## యూఏఈ నుంచి 175టన్నుల సహాయ సామగ్రి

**దుబాయ్ :** కేరళలో వందేళ్లలో ఎన్నడూ లేనంతగా వచ్చిన వరదలతో రాష్ట్రం అతలాకుతలమైన సంగతి తెలిసిందే. దాదాపు పది లక్షల మంది పునరావాస శిబిరాల్లో తలదాచుకోవాల్సి వస్తోంది. మూడు, నాలుగు రోజులుగా వర్షం, వరదలు తగ్గుముఖం పట్టడంతో ప్రజలు పునరావాస శిబిరాల నుంచి తిరిగి ఇళ్లకు చేరుకుంటున్నారు. ఈ వర్షాకాలంలో కేరళలో దాదాపు 400 మందికిపైగా మరణించారు. కేరళకు కేంద్రం రూ.600కోట్ల సహాయ నిధిని ప్రకటించింది. యూఏఈలో పనిచేస్తున్న విదేశీయుల్లో దాదాపు 80శాతం మంది కేరళ వాసులే ఉన్నందున వారు కేరళకు సాయం చేసేందుకు ముందుకు వస్తున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ప్రభుత్వ విమానయాన సంస్థ ఎమిరేట్స్ వరద బాధిత కేరళకు సహాయక సామగ్రిని తీసుకురానుంది. ఎమిరేట్స్ విమానంలో 175టన్నుల సహాయ సామగ్రిని కేరళకు పంపిస్తున్నారు. కేరళ వాసులకు యూఏఈ అండగా ఉంటుందని, ఎమిరేట్స్ స్కై కార్గో విమానం ద్వారా 175టన్నుల సహాయక సామగ్రిని తీసుకొస్తున్నామని విమానయాన సంస్థ ట్విటర్ ద్వారా వెల్లడించింది. యూఏఈలోని ఎంతో మంది వ్యాపారవేత్తలు, ప్రజలు, సంస్థలు అందించిన సాయాన్ని విమానాల ద్వారా తిరువనంతపురానికి తరలిస్తున్నట్లు తెలిపారు. సహాయక సామగ్రిలో బోట్లు, రగ్గులు, పాడవ్వని ఆహార పదార్థాలు, తదితర అత్యవసర వస్తువులు ఉన్నట్లు తెలుస్తోంది. వాటిని కేరళలోని స్థానిక సంస్థలకు ఇచ్చి పంపిణీ చేయించనున్నారు.

## యాపిల్ విరాళం రూ.7 కోట్లు



భారీ వరదలతో అతాలకుతలమైన కేరళను ఆదుకునేందుకు అమెరికా టెక్ దిగ్గజం యాపిల్ కూడా ఆర్థికసాయం ప్రకటించింది. రాష్ట్రానికి రూ. 7కోట్లు విరాళం ఇస్తున్నట్లు తెలిపింది. 'కేరళలో వరదల పరిస్థితి గురించి తెలిసి మేం ఎంతగానో కలత చెందాం. కేరళ సీఎం సహాయనిధి, మెర్సీ కార్ప్స్ ఇండియాకు రూ. 7కోట్లు విరాళంగా ఇస్తున్నాం' అని యాపిల్ ఓ ప్రకటనలో తెలిపింది. మరోవైపు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ప్రభుత్వ విమానయాన సంస్థ ఎమిరేట్స్ వరద బాధిత కేరళకు సహాయక సామగ్రిని తీసుకురానుంది. ఎమిరేట్స్ విమానంలో 175టన్నుల సహాయ సామగ్రిని కేరళకు పంపిస్తున్నారు.

## కేరళ వరద బాధితులను ఆదుకొందాం...

మనలో చాలా మంది సభ్యులకు Rs.100/- సహాయం చేయగల శక్తి ఉన్నది. కానీ Rs.100/- చాలా చిన్న మొత్తమే కదా, ఆదేమి ఉపయోగ పడుద్దలే ఆని కొంతమంది, బాంక్ వరకు వెళ్లి Rs..100/- అక్కౌంట్ లో వేయమంటే ఏంబాగుంటుందిలే అని సిగ్గ పడే మరికొంతమంది అనుకొంటూ చేయగలిగిన సహాయం చేయకుండా ఆగిపోతున్నాం.

**4రోజుల నుండి మీ లాగే నేనూ ఇలా ఆలోచిస్తూనే ఉన్నా..**

ఈ రోజు మార్గం దొరికింది. ఇప్పుడే SBI CDMA లో Rs.100/- వేసి వచ్చా. నేను ఎంత వేసానో ఎవరూ చూడలేదు. చాలా ప్రశాంతత పొందా. మన గ్రూపు సభ్యులలో అందరికీ కూడా Rs.100/- సహాయం చేసే శక్తి ఉంది. కావాల్సిందల్లా ATM వరకు వెళ్లి జమ చేసి రాగలిగిన ఓపిక. మనమంతా ఓపిక చేసుకుంటే దావి విలువ ఎక్కువ. కనీసం 200 మంది ఓపిక చేసుకున్నా కూడా Rs.20,000/- సహాయం చేయగలం. మనం చేస్తున్న సహాయం Rs.100/- కాదు. Rs..20,000/-. ఒక్కసారి ఆలోచించండి. ఎందరికో ఆహారం అందించిన వారమవుదాం. ఆహారం లేకపోయినా 4 రోజులు బ్రతకగలరు. కానీ చలి గాలులు తట్టుకోడానికి నిలువ నీడలేక కప్పుకోడానికి ఒక దుప్పటి లేక ఎందరో చిన్న పిల్లలు చనిపోతున్నారు. దుప్పటి విలువ Rs.100/-. అంటే మీరు సహాయం చేస్తున్న Rs.100/- ఒక ప్రాణాన్ని కాపాడుతుంది. వంద రూపాయలే కదా అని మానుకుందామా ? ఆలోచించండి! ఓపిక తెచ్చుకోండి! కొన్ని ప్రాణాలనైనా కాపాడండి!

Chief Minister Distress Relief Fund.v
Bank Account No. 67319948232
Bank State Bank of India? Branch: City Branch, Thiruvannthapauram
IFC Cone SBINOO70029

## రూ.500 కోట్లు సాయం సిగ్గుచేటు



"కేరళలో భారీవర్షాలకు, వరదలకు రూ. 20 వేల కోట్ల ఆస్తి నష్టం జరిగిందని, ఈ ప్రకృతి వైపరీత్యంలో 400 మంది మృతి చెందగా, అనేక మంది ఆచూకీ తెలియడంలేదని, లక్ష గృహాలు నేలమట్టం కాగ, మరో 8 లక్షల మంది సహాయ శిబిరాల్లో తలదాచుకున్నారని, 10 వేల కిలోమీటర్ల రోడ్డు ధ్వంసం కాగ కేంద్ర ప్రభుత్వం కేవల రూ. 500 కోట్లు సహాయం చేయడం సిగ్గుచేటు. జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటుకు రూ.200, 400 కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం దారుణంగా వరదకు గురైన ప్రజలకు ఇంతకొద్దిమొత్తంలో సహాయం అందించడం భారత దేశాన్ని అవమానించడమే"

– ఏఐఎంఐఎం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : rajadhanivartalu1@gmail.com